

కుల సంఘాలపై.. దృష్టి!



కామారెడ్డి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) :
పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కుల సంఘాలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఇందుకోసం సామాజిక వర్గాల వారీగా ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రధాన పార్టీల ఎంపీ అభ్యర్థులు ఖరారు కావడం, నామినేషన్ల పర్వం ముగిసిన నేపథ్యంలో అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రధానంగా ప్రచారం హోరెత్తించడంపై ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ప్రతీ ఓటరు, ప్రతీ గ్రామానికి అభ్యర్థి వెళ్లి ప్రచారం చేయడం పార్లమెంట్ ఎన్నికల్లో సాధ్యం కాదు. ఎంపీ స్థానం పరిధి ఎక్కువగా ఉండడం, ఓటర్ల సంఖ్య అధికం కావడం అందుకు కారణం. అందుకే కుల, మహిళా, యువజన, వ్యాపార, కార్మిక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి ఆయా కుల సంఘాల నేతలను ఆహ్వానించి మద్దతు కూడబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్ది తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అధిష్టానాలు క్షేత్రస్థాయి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి.

కులపెద్దలతో సంప్రదింపులు

సామాజిక వర్గాల ఓట్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తుకు పై ఎత్తు వేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఆయా సామాజిక వర్గాల్లో పలుకుబడి కలిగిన పెద్దల వద్దకు వెళ్లి తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని సంప్రదింపులు జరుపుతున్నారు. ఎన్నికల్లో గెలిచాక కమ్యూనిటీ హాల్లు, కుల దేవాలయాలకు, ఇతర ప

నులకు ప్రత్యేక నిధుల మంజూరు చేస్తామని, అభివృద్ధి పనులు చేయిస్తామని హామీ ఇస్తున్నారు. వీటితో పాటు సంఘ పెద్దల డిమాండ్లు నెరవేర్చేందుకు అభయం ఇస్తున్నారు. కేవలం కుల సంఘాలకే పరిమితం కాకుండా లాయర్లు, డాక్టర్లు, ప్రైవేటు విద్యా సంస్థలకు సైతం వెళ్లి వారి మద్దతు కూడబెట్టే ప్రయత్నంలో అభ్యర్థులు ఉన్నారు.

- గంపగుత్త ఓట్లు కొల్లగొట్టేందుకు వ్యూహాలు
- నియోజకవర్గాల వారీగా ప్రత్యేక సమావేశాలు
- సామాజిక వర్గాల పెద్దలతో అభ్యర్థుల సంప్రదింపులు
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై ప్రధాన పార్టీల దృష్టి

పక్కా కార్యాచరణతో ముందుకు

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 16, 32, 266 మంది ఓటర్లుండగా అందులో ఎక్కువగా మైనార్టీ, లింగాయత్, మున్నూరుకాపు, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వీరి సంఖ్య సుమారు 12 లక్షలకు పైగా ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు లింగాయత్ సా వ హ

జిక వర్గానికి చెందిన వారిని అభ్యర్థులుగా ప్రకటించగా, బీఆర్ఎస్ మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించింది. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సామాజిక వర్గాల ఓట్లను పొందేందుకు పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఇప్పటికే ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాయి. కుల సంఘాలతో పాటు, వృత్తి పనులపై ఆధారపడిన వారు, కార్మిక సంఘాలు, బీమా సంస్థల ఉద్యోగులు, వైద్యులు, మహిళా సంఘాల వారీగా విభజించి వారి వివరాలను నియోజకవర్గాల వారీగా సేకరిస్తున్నారు. వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ సమావేశానికి వెయ్యి నుంచి 2 వేల వరకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేసేలా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలకు బాధ్యతలు అప్పజెప్పారు.







మండుతున్న ఎండలు

- అత్యధికంగా బిచ్కుందలో 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- 25 ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్
- పట్టపగలు చుక్కలు చూపిస్తున్న సూర్యుడు
- వేడి గాలులు.. ఉక్కపోతలతో జనాలు ఉక్కిరి బిక్కిరి

కామారెడ్డి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భానుడు భగ్గుమంటున్నాడు. జనానికి పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాడు, జిల్లాలో ఎక్కడూ లేని విధంగా శనివారం రికార్డు స్థాయిలో అత్యధికంగా బిచ్కుందలో 43.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బిచ్కుందతో పాటుగా 25 ప్రాంతాల్లో వాతావరణశాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత అధికం అవడంతో వృద్ధులు, చిన్నపిల్లలు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వణికిపోతున్నారు. అత్యవసరమైతేనే రక్షణ చర్యలు పాటిస్తూ కాలు బయట పెడుతున్నారు. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటుగా వడగాలులు అధికమయ్యాయి. ఎండలోనే పనులు చేసే వారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుంది. ఉదయం 11 గంటలు దాటిన తర్వాత నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి.

25 ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్

జిల్లాలో సరాసరి గరిష్ఠ ఉష్ణోగ్రత 42.4 డిగ్రీలుగా శనివారం నమోదు అయ్యాయి. జిల్లాలోని 25 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగానే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు బిచ్కుందలో 43.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు కాగా బొమ్మని దేవునిపల్లిలో 42.8 డిగ్రీలు, సర్వాపూర్ 42.2 డిగ్రీలు, రామారెడ్డి, డోంగ్లీలో 42.0 డిగ్రీలు, మద్నూర్‌లో 41.9 డిగ్రీలు, గాంధారిలో 41.8 డిగ్రీలు, బీర్కూర్, కొల్లూర్, పెద్దకొడప్గల్‌లో 42.5 డిగ్రీలు, బీబీపేట్, హసన్‌పల్లి, నాగిరెడ్డిపేట్, ఆర్గొండ, లింగంపేట్‌లో 41.3 డిగ్రీలు, వెల్పుగొండలో 41.2 డిగ్రీలు, ముగ్దాపూర్‌లో 41.0 డిగ్రీలు, పిట్లం, నస్రూల్లాబాద్‌లో 40.8 డిగ్రీలు, మాచాపూర్‌లో 40.7 డిగ్రీలు, లచ్చాపేట్‌లో 40.6 డిగ్రీలు, పుల్కల్, దోమకొండలో 40.5 డిగ్రీలు, జుక్కల్‌లో 40.3 డిగ్రీలు, పాతరాజంపేట్‌లో 40.2 డిగ్రీలు, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. పగలు ఉష్ణోగ్రతలే కాకుండా రాత్రి ఉష్ణోగ్రతలు సైతం పెరుగుతున్నాయి. జిల్లాలో కనీస ఉష్ణోగ్రతలు 35.9 డిగ్రీలు నమోదు అయ్యాయి.



నిర్మానుష్యంగా మారిన రోడ్లు



బ్రాహ్మణపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్

దోమకొండ, ఏప్రిల్ 27: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. శనివారం దోమకొండ మండలంలోని అంచనూర్, లింగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఉన్న ధాన్యం తేమ శాతం పరిశీలించి, రైతులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లిఖార్జున్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తాడ్వాయి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో అధికారి నగేష్ తెలిపారు. తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలుగకుండా ఉండడం కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని తెలిపారు. వరికి క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2203గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు బయట మార్కెట్లో విక్రయించకుండా కొనుగోలు కేంద్రంలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 27: కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ముజిబుద్దీన్ బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఉద్యమ పార్టీగా ఏర్పడి ఎన్నో సంవత్సరాల పాటు కష్టనష్టాలకు ఓర్చి ప్రత్యేక తెలంగాణను తెచ్చేందుకు వేదిక అయ్యిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన పార్టీగా ప్రజలు గుర్తించి పదేళ్ల అధికారం ఇస్తే ప్రజారంజక పాలన సాగించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, ఎంజీ వేణుగోపాల్, పరికి ప్రేమ్‌కుమార్, రవి, గైని శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భావం

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ: ఉద్యమాలు, అనేక మంది ప్రాణ త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బాన్సువాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ 2001లో పిడికెడు మందితో ఉద్యమాన్ని ప్రారంభించిన మాజీ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి ఉద్యమాలను చేపట్టి 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. అదే విధంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రం వైపు దేశాలు, రాష్ట్రాలు చూసే విధంగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోగా రైతుల రుణమాఫీ చేస్తామని చెబుతున్నారు. కానీ అమలులో ఆచరణ లేదు. మాటలు తప్ప చేతలు లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బీఆర్ఎస్ అంటేనే భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా రాజకీయం

- రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో స్పీడ్ పెంచిన కాంగ్రెస్
- జిల్లా బీజేపీలో నూతనోత్సాహం
- పలుచపడుతున్న బీఆర్ఎస్

భిక్కనూరు, ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల ముందట కామారెడ్డి జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది. పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అన్నట్లు జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ ముందుకు సాగుతుంటే పది సంవత్సరాల పాటు రాష్ట్రంలో అధికారంతో పాటుగా జిల్లాలో ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ మాత్రం ప్రస్తుతం జిల్లాలో మునిపటిలా ప్రభావం చూపలేకపోతోంది. బీఆర్ఎస్ కంచుకోటగా పేరున్న కామారెడ్డి స్థానాన్ని, రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయాక ఆ పార్టీలోని చాలా మంది నాయకులు ఇతర పార్టీల వైపు దిక్కులు చూసే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే బీఆర్ఎస్‌లో పెద్దనాయకులం అని చెప్పుకున్న చాలా మంది కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. కామారెడ్డిలో అంచనాలను తలకిందులు చేస్తూ మద్యం, డబ్బులు పంచకుండా ఇద్దరు సీఎం అభ్యర్థులను ఓడించిన బీజేపీ కామారెడ్డిని హస్తగతం చేసుకుని జిల్లాలో మరింత జోరు పెంచింది. గత ఎన్నికల్లో ఎక్కడా ప్రభావం చూపని బీజేపీ ప్రస్తుతం యువత ఓటు బ్యాంకు, ప్రధాని నరేంద్రమోదీ చరిష్మాతో జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలవాలనే తపనతో ముందుకు సాగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో అంతగా ప్రభావం చూపని కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు, ఆ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం, ఎల్లారెడ్డి, జుక్కల్ అసెంబ్లీ స్థానాలను గెలుపొందడంతో జిల్లాలో జెట్‌స్పీడ్‌ను అందుకుంది. ఇదే స్పీడ్‌తో పార్లమెంట్ స్థానాన్ని ఎలాగైనా గెలవాలని ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు పెరగడంతో పార్టీ జోష్ మీదుంది.

రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో స్పీడ్ పెంచిన జిల్లా కాంగ్రెస్

అందరి అంచనాలను పటాపంచలు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కేంద్రమైనా కామారెడ్డి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పోటీ చేస్తాడని ప్రకటన వచ్చినప్పటి నుంచి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ చేరికలపై దృష్టి సారించింది. అనుకున్న విధంగా బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న కామారెడ్డి జిల్లాలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్‌లో, ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థులైనా లక్ష్మీకాంతరావు, మదన్‌మోహన్‌రావు గెలుపొందగా కామారెడ్డిలో పోటీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, బాన్సువాడలో పోటీ చేసిన రవీందర్‌రెడ్డి ఓడారు. అయినా బాన్సువాడలో, కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రస్తుతం చాలా బలంగా తయారైంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం కామారెడ్డిలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో, బాన్సువాడలో ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో, జుక్కల్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో చేరికలను వేగవంతం చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న కొందరిని ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నా.. కార్యకర్తలకు, నాయకులకు కొంత సమన్వయ లోపం ఉన్నా వాటన్నింటిని ఎప్పటికప్పుడు అధిష్టానం దృష్టికి జిల్లాపెద్దలు తీసుకెళ్తూ కార్యకర్తలను, నాయకులను సమన్వయపరుస్తూ పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ముందుకు సాగుతోంది. డీసీసీబీ చైర్మన్‌తో పాటుగా పలు మున్సిపల్ చైర్మన్ పదవులను హస్తగతం చేసుకోగా జిల్లా వ్యాప్తంగా చాలా మంది ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, డీసీసీబీ డైరెక్టర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో పాటుగా తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కారు దిగి హస్తం చెంతకు చేరారు. కాగా జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌కు ఉద్దండులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎలాగైనా జహీరాబాద్‌ను కైవసం చేసుకోవాలన్న కసితో జహీరాబాద్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల్లో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, మంత్రి దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి నిర్విరామంగా ప్రచారాన్ని చేపడుతున్నారు. ఎప్పటికప్పుడూ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశాలను నిర్వహిస్తూ సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.

జిల్లా బీజేపీలో నూతనోత్సాహం

కామారెడ్డి నియోజకవర్గంలో రాజకీయ ఉద్దండులు మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి అనూహ్యంగా బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలుపొందడంతో కామారెడ్డి జిల్లా బీజేపీలో నూతనోత్సాహం వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా లేనివిధంగా డబ్బు, మద్యం పంచకుండా ఒక టీంగా కామారెడ్డిలో బీజేపీ కార్యకర్తలు పనిచేసి విజయం సాధించారు. ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లాలో అంతంత మాత్రంగానే ఉన్న బీజేపీకి ఈ అసెంబ్లీ ఎన్నికలతో ఓటు బ్యాంకు ఒక్కసారిగా పెరిగింది. ముఖ్యంగా పెద్ద ఎత్తున యువత బీజేపీ చెంతకు చేరింది. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ఎంపీగా కొనసాగిన బీబీ పాటిల్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా టికెట్ సాధించుకున్నాడు. కాగా బీజేపీ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో గల ప్రతీ బూత్ స్థాయిలో కార్యకర్తలతో ఎప్పటికప్పుడు ప్రత్యేక సమా వేశాలను ఏర్పాటు చేస్తూ ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తోంది. జిల్లాలో గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యూహాలను రచిస్తూ పార్టీ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా యువత ఓటు బ్యాంకు బీజేపీకి ప్లస్ పాయింట్ కాగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

జిల్లాలో పలుచపడుతున్న బీఆర్ఎస్

గత పది సంవత్సరాలుగా కామారెడ్డి అంటే బీఆర్ఎస్, బీఆర్ఎస్ అంటే కామారెడ్డి అన్నట్లు ఉండేది. కానీ కామారెడ్డి జిల్లాలో ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ ప్రస్తుతం పలుచపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్టీలో నుంచి ఒక్కొక్కరుగా కాంగ్రెస్, బీజేపీలోకి వెళ్లడంతో పార్టీలో అయోమయ పరిస్థితి నెలకొంది. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నాయకులు చాలా మంది బయట కనిపించలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం జిల్లాలో బీఆర్ఎస్ పరిస్థితి వెనుక గొయ్యి, ముందు నుయ్యి అన్న చందంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి జిల్లావ్యాప్తంగా ఒక వెలుగు వెలిగిన బీఆర్ఎస్ నాయకులు ప్రస్తుతం చాలా మంది అధికార పార్టీ కాంగ్రెస్ గూటికి చేరుకుంటుంటే, మరికొందరు సైలెంట్ మూడ్‌లోకి వెళ్లిపోయారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు మాత్రం ఎటూ తేల్చుకోలేక సతమతమవుతున్నారు. జిల్లాలో గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ అధికా రంలో ఉన్న సమయంలో ఎన్నో పదవులు అనుభవించి పెత్తనాన్ని చలాయించిన జిల్లా పెద్ద నాయకులుగా, ఉద్యమ నాయకులుగా చలామని అయిన చాలా మంది బీఆర్ఎస్‌కు గుడ్‌బాయ్ చెప్పి వారి రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్, బీజేపీలోకి చేరారు. ఇలా జిల్లాలో రోజురోజునూ ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుంటే పార్టీనే నమ్ముకున్న కార్యకర్తల్లో ప్రస్తుతం అయోమయ పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఇప్పటికే డీసీసీబీ చైర్మన్, పలు మున్సిపల్ చైర్మన్ పదవులను చేజార్చుకోగా చాలా ఎంపీపీ, జడ్పీటీసీలు కాంగ్రెస్‌లోకి చేరారు.

ఇసుక టిప్పర్ల మధ్య రవాణాపై వివాదం

బోధన్ రూరల్, ఏప్రిల్ 27: ఇసుక టిప్పర్ల రవాణా మధ్య వివాదం చోటు చేసుకోవడంతో ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసు కున్న ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని బాబా గార్డెన్ వద్ద శని వారం అర్బాస్‌ఖాన్, జహీర్, ఇంతియాజ్ ఇసుక టిప్పర్ నడిపిస్తుండగా యూసుఫ్, ఇమ్రాన్‌లతో పాటు మరికొందరు మీరెలా ఇసుక నడిపిస్తారని ఒకరి ఒకరు పరస్పరం దూషించు కోవడంతో పరస్పర దాడులకు దారితీసింది. ఈ ఘటనలో అర్బాస్‌ఖాన్, జహీర్‌లకు తీవ్ర గాయాలు కావడంతో దాడిచేసిన వారిపై కేసులు నమోదు చేశామని పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 27: కమ్మర్‌పల్లి శ్రీగిరిగుట్టపై కొలువుదీరిన గౌడ కులస్థుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. కాగా ఆలయ ఐదవ వార్షికోత్స వేడుక లు రెండో రోజూ కొనసాగాయి. ఆలయ పూజారులు, గ్రామ గౌడసంఘం సభ్యులు, యువజన సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే అన్నసత్రంలో పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'



బోధన్‌లో ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్27: తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్‌లు అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేస్తుందని అలాగే కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాకాసిపేట్‌తో పాటు పలువార్డులలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, దొడ్ల రవీందర్ రెడ్డి, ప్రమోద్, చిన్న, విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు ప్రభాకర్, దాము, డబ్బు, చిరంజీవి, గ్యాస్ ఆదినారాయణ, సంగ్రామ్, ఇంద్రకిరణ్, మయూర్‌లతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

చందూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదం

వర్నిఏప్రిల్27: చందూర్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య వాగ్వాదం నెలకొంది. బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నికల కోసం సమావేశం ఏర్పాటు చేయగా జడ్పీటీసీ అంబర్ సింగ్ అభ్యంతరం తెలుపుతూ వాగ్వాదానికి దిగారు. పీసీసీ ఆదేశాలు లేకుండా కొత్త కమిటీలను ఎలా నియమిస్తారని పాత కమిటీలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఏ పార్టీ సమావేశం ఏర్పాటు చేసిన జడ్పీటీసీ స్థాయి హోదాలో ఉన్న తనకు కూడా సమాచారం ఇవ్వడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని మండలంలో గుర్తింపు తెస్తే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తాను ఊరుకునే ప్రసక్తే లేదని ఏనుగు రవీందర్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. ఏ నిర్ణయం తీసుకున్న పీసీసీ ఆదేశాల మేరకే కొనసాగాలి తప్ప వ్యక్తిగత నిర్ణయంతో తీసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని జడ్పీటీసీ హెచ్చరించారు. దీంతో ఏనుగు రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ అంబర్ సింగ్ వర్గాల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఇరువర్గాలను సీనియర్ నాయకులు సముదాయించారు.

జానకంపేటలో యువతి అదృశ్యం

ఎడపల్లి, ఏప్రిల్ 27: ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామానికి చెందిన చిక్కెల సహస్ర (19) అనే అమ్మాయి అదృశ్యమైనట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 27వ తేదీన ఉదయం ఆరు గంటలనుండి సహస్ర అనే యువతి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో వెతికిన, బంధువలను ఫోనులో విచారించగా ఆచూకి తెలియక పోవడంతో యువతి అన్న సంజీవ్ ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని, అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

రిజిస్ట్రేషన్ చేయాలా.. డబ్బులు ఇవ్వాల్సిందే

● ఇదీ కొందరు తహసీల్దార్ల తీరు ● తమకు తెలియకుండా స్లాట్ బుక్ చేయొద్దంటూ.. మీ-సేవ నిర్వాహకులపై ఆగ్రహం



ఆలూర్ తహసీల్దార్ కార్యాలయం

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్27: గతంలో వ్యవసాయ భూముల పనుల రిజిస్ట్రేషన్ చేయాలంటే రైతులకు నానా ఇబ్బందులు తలెత్తేవి. అధికారులకు చేతులు తడపందే పనులు ముందుకు సాగేవికావు. ఇటీవల ప్రభుత్వం ఆన్‌లైన్ విదానంలో స్లాట్ బుకింగ్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం కల్పించింది. దీంతో తమ భూముల రిజిస్ట్రేషన్ సునాయసంగా జరుగుతాయని ప్రజలు సంతోషించారు. కానీ ఇందుకు కొందరు అధికారులు ససేమిరా అంటూ అడ్డుపడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఆలూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యం నిమిత్తం కొత్త మండలాన్ని ఆయా గ్రామాలకు అందుబాటులో ఉండేలా చేసింది. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అధికారి చేతులు తడపనిదే పనులు చేయడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల దేగాం గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్‌రెడ్డి వారసత్వంగా వచ్చిన భూమిని తన భార్య పేరు మీద గిఫ్ట్ డీడీ చేయించడానికి ఈనెల 20నస్లాట్ బుక్ చేసుకున్నాడు. తన స్లాట్ బుకింగ్ విషయమై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఓఅధికారిని అడుగగా మీరు స్లాట్ బుకింగ్ ఎలా చేసుకున్నారని కోపంతో ప్రశ్నించినట్లు బాధితుడు పేర్కొన్నారు. చివరికి సదరు అధికారికి ఎంతో కొంత ముట్టజెప్పి పనిపూర్తి చేసుకున్నట్లు తెలిసింది.

● రిజిస్ట్రేషన్‌కు ఇబ్బందులు

వ్యవసాయ భూములకు సంబంధించి ధరణిలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. దూర ప్రాంతాల్లో ఉండేవారు వారి భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి స్లాట్ బుక్ చేసుకుందామని మీ సేవ కేంద్రాలను సంప్రదిస్తే ముందుగా తహసీల్దార్‌ను కలువాలని మీ సేవ నిర్వాహకులు చెబుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తమను సంప్రదించకుండా ఎవరికి ఏలాంటి స్లాట్‌లు బుక్ చేయవద్దని తహసీల్దార్ సంబంధిత మీ సేవ నిర్వాహకులకు హుకుం జారీ చేసినట్లు సమాచారం. దీంతో రిజిస్ట్రేషన్ చేయించుకోవానికి జాప్యం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈవిషయమై తహసీల్దార్‌ను కలిస్తే తమకుఇప్పుడు తీరికలేదని అంటు న్నారని బాధితులు అంటున్నారు. అధికారులకు డబ్బులు ముట్టజెబితేనే రిజిస్ట్రేషన్ పనులు పూర్తవుతున్నాయని బాధితులు వాపోతున్నారు.

రిజిస్ట్రేషన్‌కు ఇబ్బందులు

తమ కుటుంబసభ్యులకు సంబంధించిన భూముని ధరణిలో రిజిస్ట్రేషన్ చేయించు కోవడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సంబంధిత మీ సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేయడానికి సంప్రదిస్తే తహసీల్దార్ చెబితేనే స్లాట్ బుక్ చేసుకుంటామని అంటున్నారు. చదువుకున్నవారు విద్య వంతుల పరిస్థితి ఇలా ఉంటే నిరక్షరాస్యులైన గ్రా మీణ ప్రాంత ప్రజలకు ఎంత ఇబ్బంది కలు గుతుందో చెప్పాలేం. సంబంధిత అధి కారులు ఈ విషయంపై దృష్టి సారించి ప్రజల ఇబ్బందులను దూరం చే యాలి.

- గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఆర్ఐ, (దేగాం)

ఉపాధి పని ప్రాంతంలో రాగి నాణేలు లభ్యం



అడ్క్యాస్‌పల్లిలో దొరికిన రాగి నాణేలు

కోటగిరి,ఏప్రిల్27: ఉపాధి పని ప్రాంతంలో కూలీలు పని చేస్తుండగా ఓ మట్టి కుండ బయటపడింది. కూలీలు కుండను ధ్వంసం చేశారు. ధ్వంసమైన కుండలో నాణేలు బయటపడడంతో బంగారు నాణేలుగా భావించి దొరికిన దొరికినట్లుగా కూలీలు ఎగబడి ఎత్తుకెళ్లారు. తీరా ఇంటికి వెళ్లి చూశాక రాగి నాణేలు ఉండడంతో అవాక్కైన సంఘటన కోటగిరి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని అడ్క్యాస్‌పల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు శనివారం అటవీప్రాంతంలో కూలీ పనులకు వెళ్లారు. సాగర్ కాలువ సమీపంలో ఓ దర్గా వద్ద పూడిక పనులు చేపట్టారు. హైమద్‌బీ అనే ఉపాధి కూలీ పని చేస్తుండగా మట్టి కుండ బయటపడింది. ఇది గమనించిన కూలీలు కుండను పగులగొట్టారు. కుండలో ఉన్న నాణేలను పోటీ పడి ఇంటికి ఎత్తుకువెళ్లారు. మరికొందరు బంగారు నాణేలు లభ్యమయ్యాయని భావించారు. ఈ విషయం గ్రామంలో దవణంగా వ్యాపించింది. స్థానికులు వెంటనే పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. కోటగిరి తహసీల్దార్ సునీత, రుద్రూర్ సీఐ జయేష్ రెడ్డిలు ఘటన స్థలాన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఉపాధి కూలీలను పిలిపించి నాణేలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 30కి పైగా నాణేలను స్వాధీనం చేసుకుని ట్రెజరీ కార్యాలయానికి తరలించారు. మిగిలిన నాణేలను కూలీల వద్ద నుండి స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. కూలీలు సైతం నాణేలను తిరిగి ఇవ్వాలని లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి యాదు, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ తదితరులున్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పట్టణ అధ్యక్షుడు నరేందర్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 27: కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితు ల్లో లేరని, తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్యం పాలన సాగుతోందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యా లయంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను అధ్యక్షులు జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం కేసీ ఆర్ అమరుడు కావడానికి సిద్ధమయ్యాడని, తెలంగాణ నిర్మాణా నం తరం తొమ్మిదేళ్లుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథ కాల ను ప్రవేశ పెట్టి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచారని అ న్నా రు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు మళ్లీ మార్పు కోరుకుంటున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించు కునే నాథుడే కరువయ్యాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజా మాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను నియమించడం శుభ సూచకమన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే ప్రస్తుతం దొంగలు రాజ్యాన్ని ఏలుతున్నారన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజ లను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మహిళలకు ఫ్రీ బస్సు తప్ప ఏమీ చేయలేదన్నారు. రైతుబంధు, రుణమాఫీ, కల్యా ణలక్ష్మి, రైతుబోనస్ ఇవ్వడానికి చేతకాదు కాని కేసీఆర్ పై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కేసీఆర్‌ను ఎందుకు ఓడగొట్టా మని ప్రజలు బాధపడుతున్నారన్నారు. మళ్లీ సారే రావాలి, కారు కావాలని అంటున్నారన్నారు. ఏ లక్ష్యానికి తమ పార్టీ ఆవిర్భవించిందో ఆ లక్ష్యాలను ఒక్కొక్కటిగా గుర్తుచేసుకుంటు తెలంగాణలో ఏ ఒక్కరికి సమస్యలు లేకుండా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ప్రజల్లో మార్పు మొదలైందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీ తూకిరణ్, జడ్పీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, మాజీ నూడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సిర్ప రాజు, ఎనగందుల మురళి, కరిపెరాజు, తదితరులు పాల్గొన్నారు.

● పార్టీ కార్యాలయంలో జీవన్‌రెడ్డి వర్సెస్ దాదన్న రగడ

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల అనంతరం కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ దాదన్నగిరి విఠల్ రావు మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. పార్టీ కార్యక్రమాలకు తనను పిలవడం లేదంటు విఠల్‌రావు జీవన్ రెడ్డిని నిలదీసినట్లు తెలిసింది. కనీసం సమాచారం ఇవ్వకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సమాచారం ఇచ్చే సమయంలో తన పేరును రాయడం లేదంటు గొడవ దిగినట్లు తెలిసింది. దీనికి జీవన్ రెడ్డి గట్టిగానే బదులిచ్చినట్లు సమాచారం.

● బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. 2001 ఏప్రిల్‌లో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమాలు, పోరాటాలు, త్యాగలు చేసి తెలంగాణను సాధించుకున్నామని, ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అంటే ఒక భరోసా అని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో తక్కువ సమయంలో రాష్ట్రాన్ని అభివృద్ధిని చేసి చూపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మెట్టు సంతోష్, మాజీ సర్వసమాజ్ అధ్యక్షుడు సుంకరి రవి, బీఆర్ఎస్ నాయకులు నర్మే నవీన్, దోండి శ్యామ్, రాజబాబు, మీర శ్రావణ్, జన్నెపల్లి రంజిత్, అగ్గు క్రాంతి, సాహిద్, లతిప్, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యవాదులు కలిసి రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

పెద్దబజార్, ఏప్రిల్ 27: బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్డీయే శక్తులను ఓడించడంలో అన్ని వర్గాల ప్రజలు ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్యవాదులు కలిసి రావాలని తెలంగాణా సోషల్ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ప్రగతినగర్‌లో గల మున్నూరుకాపు కల్యాణమండపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో మత విద్వేశాల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తన ప్రభుత్వం పదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి శూన్యం కాబట్టే మతోన్మాదాన్ని ప్రచారంగా మార్చుకున్నారని అన్నారు. భారత జాతీయ వాదుల ఉద్యమం కన్వీనర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను పాటిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోందన్నారు. గత పదేళ్లుగా దేశ సంపదను ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. నిరుద్యోగ రేటును విపరీతంగా పెరిగిందన్నారు. తద్వార కార్పొరేట్ల ఆదాయం 30శాతం వృద్ధిచెందగా పేద మధ్య తరగతి ప్రజల ఆదాయం 11శాతం పడిపోయిందన్నారు. బీజేపి ప్రభుత్వం హయాంలోనే ధరలు 30శాతం నుంచి 56శాతానికి పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ న్యాయాధికారి చంద్రకుమార్, జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్, చలపతిరావ్, సర్దార్‌భక్తవార్‌సింగ్, గోవర్ధన్, వనమాల కృష్ణ, ఆకుల పాపయ్య, శ్రీనివాస్, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు వి.ప్రభాకర్, నరేందర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలి

● మాజీఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్27: నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని మాజీఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్‌లకు అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కావాలంటే జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పింఛన్‌దారులకు 5వ తేదీన వేతనాలు అందుతున్నాయన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత కూడా వేతనాలు సకాలంలోనే అందుతాయన్నారు. జీవన్‌రెడ్డి ఎంపీగా గెలువగానే ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.సమస్యలపై పోరాడే వ్యక్తి టి.జీవన్‌రెడ్డిని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలి పించాలని మాజీఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి కోరారు. ఈసమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు



వేంకటేశ్వరస్వామి నిర్మాణానికి విరాళాలు అందజేస్తున్న భక్తులు, గ్రామస్థులు

జక్రాన్‌పల్లి, ఏప్రిల్27: మండలంలోని తొర్లికొండ గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శనివారం తెల్లవారు జాము నుంచి భక్తులు కొండపై చేరుకొని స్వామివారి పల్లకిని కొండ చుట్టు ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఆలయంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. కొండపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు, గ్రామస్థులు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మానవ జన్మను ప్రజలు సార్థకం చేసుకోవాలి

బోధన్‌రూరల్,ఏప్రిల్27: ప్రజలు మానవ జన్మను సార్థకం చేసుకోవాలని శ్రీ బ్రహ్మ శివాచార్య స్వామిజీలు అన్నారు. శనివారం పట్టణంలోని ఏకచక్రేశ్వరాలయంలో అఖండ శివనామ సప్తాహ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రవచనలు చేశారు. సృష్టిలో మానవ జన్మ కర్మ ఫలాల ఫలితంగా వస్తుందని దీనిని సార్థకం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు శివనామ స్మరణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని, క్రోదినామ సంవత్సరంలో ప్రజలు ఓపిక, సహనంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ్ ప్రతినిధులు పురాణే అజయ్‌కుమార్, గంగాదరప్ప, నర్సింగప్ప, శంకరప్ప. విఠలప్ప, రాజేందర్ అప్ప, బాబయప్ప, శివకుమార్, పురాణే దిలీప్ కుమార్, శివ, రవి పటేల్, గణపతి అప్ప, వీరశైవ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోదావరిఖనిలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్

● నాలుగు రోజుల పాటు నిర్వహణ



క్రీడల జెండావిష్కరణ చేస్తున్న రాజేశ్వర్‌రావు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 27: రాష్ట్ర స్థాయి సీనియర్ ఇంటర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో శనివారం ప్రారంభమైంది. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో కరీంనగర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన ఈ టోర్నమెంట్ నాలుగు రోజుల పాటు జరుగనున్నది. ఈ టోర్నమెంట్‌కు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొనున్నాయి. 10వ సీనియర్ ఇంటర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ చాంపియన్‌షిప్‌ను సింగరేణి ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు శరీర ధారుఢ్యాన్ని పెంచడంతో పాటు ధారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులకు సింగరేణి వసతి సౌకర్యం కల్పించింది. తొలిరోజు జరిగిన మ్యాచ్‌ల్లో నిజామాబాద్, వరంగల్ జట్లు తొలి మ్యాచ్‌లో పోటీ పడగా నిజామాబాద్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో వనపర్తి, ఖమ్మం జట్ల మధ్య జరిగిన పోటీల్లో వనపర్తి జట్టు విజయం సాధించింది. మూడవ మ్యాచ్‌లో మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరుగగా డ్రాగా ముగిసింది. 5వ మ్యాచ్ రంగారెడ్డి, మెదక్ జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. 6వ మ్యాచ్‌లో వరంగల్, కరీంనగర్ జట్లు తలపడగా కరీంనగర్ జట్టు విజయం సాధించింది. 7వ మ్యాచ్ నల్గొండ, ఖమ్మం జట్ల మధ్య జరిగిన పోటీల్లో నల్గొండ జట్టు గెలుపొందింది. ఈ టోర్నమెంట్‌లో కరీంనగర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గణపతి, వైస్ ప్రెసిడెంట్ ఆర్ఏ నాయుడు, కోశాధికారి సామాల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

యంచ చెక్‌పోస్టు పరిశీలన



యంచ చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవీపేట,ఏప్రిల్27: మండలంలోని యంచ చెక్‌పోస్టును ఎన్నికల వ్యయ పరిశీలకులు డీఎం.నేమ్మి శనివారం పరిశీలించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాతో పాటు మహరాష్ట్ర నుండి అక్రమంగా మద్యం, నగదు సరఫరా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున అక్రమంగా మద్యం, నగదు సరఫరా జరిగే అవకాశం ఉందని ఈ విషయంపై నిఘాను మరింతగా పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాల పరామర్శ

ఎడపల్లి, ఏప్రిల్ 27: ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ మాజీ సర్పంచ్ బండారి దశరథ్, రిటైర్డ్ ఎస్సై గద్ద సాయిలు, ఎంబ గంగాధర్ కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజితా యాదవ్, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్, విజయ్ కుమార్ గౌడ్, రాధా కిషన్ గౌడ్, లింగం, మోహన్, కిషోర్, నవీన్ తదితరులు ఉన్నారు.

కూరగాయల సాగు.. లాభాలు బాగు!

● జిల్లాలో కూరగాయల పంటలకు పెద్దపీట ● సేంద్రియ ఎరువుల పట్ల దృష్టిసారిస్తున్న రైతులు ● కామారెడ్డి చుట్టుపక్కల మార్కెట్లలో భిక్కనూరు రైతులకు ప్రత్యేక క్రేజ్

భిక్కనూరు, ఏప్రిల్ 27: వరిపంటతో పోలిస్తే ఆరుతడి, ఉద్యానవన పంటల వైపు జిల్లాలోని చాలామంది రైతులు దృష్టిసారిస్తున్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయాలన్న ప్రభుత్వసూచనలతో కూరగాయలతోపాటుగా ఇతరితర కొత్తరకం పంటలవైపు రైతులు మొగ్గుచూపుతూ నీటి సమస్యను అధిగమిస్తున్నారు. మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉన్న కూరగాయల పంటలను ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ తక్కువ పెట్టుబడితో సాగు చేస్తూ లాభాలు గడిస్తూ జిల్లారైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి రైతులు ఈ కూరగాయల పంటలను ఎక్కువ సాగు చేస్తున్నారు.

● జిల్లాలో కూరగాయల పంటలకు పెద్దపీట

సాంప్రదాయ వరి, చెరుకు వంటి పంటలతోపాటు జిల్లాలో కూరగాయల పంటలకు రైతులు పెద్దపీట వేస్తున్నారు. జిల్లాలో చాలామంది రైతులు డ్రిప్ పద్ధతిలో ఈ కూరగాయల సాగు చేస్తుండటంతో నీటి వినియోగం తగ్గడంతోపాటు తక్కువకాలంలో ఎక్కువ లాభాలు పొందుతున్నారు. రెండు, మూడు గుంటల నుంచి ఎకరాల చొప్పున వివిధ రకాల కూరగాయల పంటల సాగులో ఎప్పటికప్పుడు ఆధునికతను అందిపుచ్చుకోవడంతోపాటు వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. బీరకాయ, బెండకాయ, టమాట, కాకర, పాలకూర, సోరకాయ, క్యాబేజీ, క్యాలిఫ్లవర్, పొట్లకాయ, వంకాయ, పచ్చిమిర్చి, క్యారెట్, బీట్‌రూట్,కొత్తిమీర, మెంతి, ఆకుకూరలు,ఉల్లిగడ్డ, వెల్లుల్లి పండిస్తున్నారు.



సాగువుతున్న పచ్చి మిర్చి, వంకాయ



గుర్జకుంటలో మార్కెట్ పంపించడానికి సిద్ధంగా ఉన్న టమాట

● సేంద్రియ ఎరువులు వాడుతూ.. ఆదర్శంగా నిలుస్తూ..

రైతులు రసానిక ఎరువులను చాలా తగ్గించి సేంద్రియ ఎరువులను వాడుతున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో మొక్కలకు కావాల్సిన నత్రజని, భాస్వరం, పోటాస్, కాల్షియం, మెగ్నిషియం, గంధకం, ఇనుము, జింకు, తదితర మూలకాలను అందుతుండటంతో పాటుగా తక్కువ ఖర్చుకే లభిస్తుండటం, భూసారం, నేల ఉత్పాదక శక్తి మెరుగుపుతుండటం, మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుండటంతో ఎక్కువగా రైతులు ఈ సేంద్రియ ఎరువుల పట్ల దృష్టిసారిస్తున్నారు. చాలామంది యువ రైతులు ఆధునికతను అందిపుచ్చుకుని కాలానికి అనుగుణంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే కూరగాయలను సాగు చేస్తూ శబాష్ అనిపించుకుంటున్నారు.

● మార్కెట్‌లలో భిక్కనూరు రైతులకు ప్రత్యేక క్రేజ్

కామారెడ్డి చుట్టూ జరిగే వారంతపు సంతలతో పాటు జిల్లాకేంద్రంలోని డైలీ మార్కెట్‌లో ఇతర ప్రాంతాల కన్నా భిక్కనూరు మండల రైతులకు కాస్త ఎక్కువగా క్రేజ్ ఉంటుంది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డైలీ మార్కెట్, వీక్లీ మార్కెట్, భిక్కనూరు, దోమకొండ, బీబీపేట, రాజంపేట మండలాలతో పాటుగా మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగే వీక్లీ మార్కెట్‌లో భిక్కనూరు మండలంలోని ఆయాగ్రామాల రైతులు విక్రయించే విక్రయించే కూరగాయలకు భారీగా డిమాండ్ ఉంటుంది. వీరు వీక్లీ, వారంతపు సంతలతో పాటుగా కామారెడ్డిలోని బీట్‌కు, కూరగాయల వ్యాపారులకు, శుభకార్యాలకు సైతం కూరగాయలను సరఫరా చేస్తూ మంచి గుర్తింపు సాధించారు.

ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

● రాధ ఏవో, భిక్కనూరు.

భిక్కనూరు మండలంలో కూరగాయల సాగు ఎక్కువ. రైతులు కూరగాయ సాగులో వ్యవసాయశాఖ సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాలి. ముఖ్యంగా విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం రైతులు రసాయనిక ఎరువులను తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని ఎక్కువ చేయ్యడం సంతోషకర విషయం. మండలంలో తమ సిబ్బంది ఎల్లప్పుడు పటంలను సందర్శిస్తూ రైతులకు తమ సూచనలు అందిస్తున్నాం.

రెండు ఎకరాల్లో టమాట, మిర్చి పంటలు వేశా

● జైపాల్‌రెడ్డి, రైతు

నాకు ఉన్న భూమిలో వరి పంటతో పాటుగా రెండు ఎకరాలలో టమాట, పచ్చి మిర్చి పంటలను సాగుచేస్తున్నా. ప్రస్తుతం టమాట 20 నుంచి 30 బాక్స్‌ల వరకు, మిర్చీ 5 బాక్స్‌ల నుంచి 8 బాక్స్‌ల వరకు వస్తోంది. వీటిని కామారెడ్డి, భిక్కనూరు, దోమకొండ, మెదక్ జిల్లా రామాయంపేటకు పంపిస్తా. ప్రస్తుతం ఈ కూరగాయల సాగును డ్రిప్‌తో సాగు చేస్తున్నాను. కూరగాయల సాగులో ఎక్కువగా సేంద్రియ ఎరువులనే వాడుతున్నా.



పుల్కల్‌లో స్కూల్‌డేను నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

పిల్లలను అంగన్‌వాడీకి పంపించాలి

● ఐసీడీఎస్ సీడీపీవో సునంద

బిచ్కుంద, ఏప్రిల్ 27: ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని ఐసీడీఎస్ సీడీపీవో సునంద కోరారు. శనివారం మండలంలోని పుల్కల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో స్కూల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ చిన్నారులకు అంగన్‌వాడీలో బొమ్మల చిత్రాలతో విద్యాభ్యాసాన్ని అందిస్తూ ఆరోగ్యంగా ఎదుగుదలకు పౌష్టిక విలువల ఆహారాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. పిల్లలతో పాటుగా గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, ఆకుకూరలు, పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకెళ్లేందుకు అంగన్‌వాడీకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కొమురవ్వ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిలో వాహనాల తనిఖీ

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 27: ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఎల్లారెడ్డిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆరు మండలాల పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ స్పెషల్‌డ్రైవ్‌లో ట్రైనీ ఐపీఎస్ కాజల్, సదాశివనగర్ సీఐ సంతోష్, ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్, రాజు, చైతన్యరెడ్డి, ఆంజనేయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

భిక్కనూరు, ఏప్రిల్ 27: ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామానికి చెందిన వలకొండ చర్విత‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డిని విండో పాలకవర్గం సభ్యులు, సిబ్బంది శనివారం శాలువతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదివి రాష్ట్రస్థాయిలో ర్యాంలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరును తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. మున్ముందు మరింత బాగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఏనుగు రాజిరెడ్డి, విండో సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



చాముండేశ్వరీ ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

సంకష్ట గణపతి ఆలయ వార్షికోత్సవం

దోమకొండ, ఏప్రిల్ 27: మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరీ ఆలయంలో శనివారం సంకష్ట గణపతి 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షబ్బీర్‌అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఇలియాస్‌కు మెమొంటో అందజేసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు స్వామి, శ్రీకాంత్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రావులపల్లి నర్సారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, పట్టణాధ్యక్షుడు సీతారాం మధు, అంకత్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో రోడ్డు ప్రమాదం

● ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

బాన్సువాడ, ఏప్రిల్ 27: బాన్సువాడ పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. బీర్కూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన మారుతి, నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్ ఇద్దరు శుక్రవారం రాత్రి బాన్సువాడకు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో బాన్సువాడ ఆర్టీసీ డిపో వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఇద్దరు యువకులు రోడ్డుపై పడ్డారు. ఆ సమయంలో వెనుకాల నుంచి లారీ అతివేగంగా యువకుల కాళ్లపై నుంచి వెళ్లడంతో ఇద్దరు కాళ్లు విరిగిపోయాయి. వీరిని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మారుతిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సీఐ కృష్ణ తెలిపారు. సాయికుమార్‌ను నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణ తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మారుతి

మాచారెడ్డిలో నగదు పట్టివేత

మాచారెడ్డి, ఏప్రిల్ 27: మండలంలోని ఘన్పూర్ చౌరస్తా వద్ద తనిఖీలు చేపట్టగా రూ.4,98,300ల డబ్బులను గుర్తించినట్లు మాచారెడ్డి ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకెళ్లడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ. 50,000లకు మించి తీసుకెళ్లరాదని ఒక వేళ తీసుకవెళ్లినచో సరైన ఆధారాలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.



నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైకోర్టు ఉత్తర్వులపై మార్కెట్ కమిటీ నిర్లక్ష్యం

● ధాన్యంపై తీసుకున్న రుణం చెల్లించేందుకు డీడీలు తీసిన కోటగిరి రైతులు
● డీడీలు తీసుకోకపోవడంతో రైతుల ఆందోళన



కోటగిరి మార్కెట్ కమిటీ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు



in the 6th respondent's godown at Kotagiri, Nizamabad District as illegal, null, void, arbitrary and consequently direct the respondents to release the paddy kept in 6th respondent's godown by collecting the loan amounts from the petitioners;

AND WHEREAS the High Court upon perusing the petition and affidavit filed herein and upon hearing the arguments of Sri K DURGA PRASAD, Advocate for the Petitioners, directed issue of notice to the Respondents herein to show cause as to why this WRIT PETITION should not be admitted.

1. The Principal Secretary, Agriculture and Marketing Department, State of Telangana, Secretariat, Hyderabad.
2. The District Collector, Nizamabad, Nizamabad District.
3. The Commissioner (Marketing), State of Telangana, Hyderabad.
4. The Deputy Director (Marketing), State of Telangana, Hyderabad.

రైతులకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు

కోటగిరి, ఏప్రిల్ 27: రైతులకు అండగా ఉండాల్సిన మార్కెట్ కమిటీ వారి పాలిట శాపంగా మారింది. పండించిన ధాన్యాన్ని మార్కెట్ కమిటీ గోదాంలో కొంతమంది రైతులు నిల్వ చేసుకోగా మరి కొందరు రైతుబంధు కింద రుణం పొందారు. మార్కెట్ కమిటీ గోదాంలో సుమారు 25వేల క్వింటాళ్ల ధాన్యం నిల్వ ఉంది. ధాన్యంపై రుణం తీసుకున్న రైతులు నిల్వ చేసిన మరికొందరు రైతులు తమ ధాన్యం తిరిగి ఇవ్వాలని కార్యాలయానికి వెళ్తే అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పి దాట వేస్తున్నారు. చేసేదేమీ లేక సుమారు 16మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. 15 రోజుల్లో మార్కెట్ కమిటీ నిబంధనల మేరకు ధాన్యం తిరిగి ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో వారం రోజుల నుండి మార్కెట్ కమిటీ కార్యాలయానికి రైతులు వెళితే పట్టించుకునే వారే కరువయ్యారు. రైతుబంధు కింద తీసుకున్న అప్పును డీడీలు తీసి ఇస్తే తీసుకోవడానికి అధికారులు ముందుకు రాకపోవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కోటగిరి మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట శనివారం జడ్పీటీసీ శంకర్ పటేల్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. కోర్టు ఉత్తర్వుల మేరకు డీడీలు చేతపట్టుకుని నిరసన తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ నిర్లక్ష్య వైఖరిపై రైతులు తీవ్రంగా మండిపడ్డారు. తమ సమస్యను ఏ మాత్రం పట్టించుకోకుండా కార్యాలయానికి రాకుండా కార్యదర్శి తప్పించుకుంటున్నారని రైతులు ఆరోపించారు. జిల్లా అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటగిరి మార్కెట్ కమిటీ గోదాంలో సుమారు 50మంది రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని గోదాములో నిల్వ చేశారు. సుమారు రెండేళ్ల నుండి గోదాములో నిల్వ చేసి ఆ ధాన్యంపై రైతుబంధు కింద రుణం పొందుతున్నారు. ఆరునెలల వరకు వడ్డీ లేని రుణం ఆపై వడ్డీతో కూడిన రుణం చెల్లించి రైతులు తిరిగి ధాన్యం పొందే అవకాశం ఉంది. కొంతమంది రైతులు నిర్ణీత గడువు లోప తీసుకున్న రుణం చెల్లించకపోతే అధికారులు నోటీసులు జారీ చేసి రుణం రాబట్టాల్సి ఉంది. మార్కెట్ కమిటీ అధికారులు ఈ విషయమై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. గత మూడు నెలల క్రితం గోదాములో సీఎంఆర్ ధాన్యం అక్రమంగా నిల్వ చేశారని ఫిర్యాదులు రావడంతో గోదాములో ఉన్న ధాన్యం నిల్వలను ఉన్నతాధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ధాన్యంలో రైతులకు సంబంధించిన ధాన్యం ఉంది. ఆ ధాన్యం తిరిగి ఇవ్వాలని తీసుకున్న రుణం చెల్లిస్తామని రైతులు పదేపదే కార్యాలయం చుట్టు తిరిగామని రైతులు తెలిపారు. తాము కార్యాలయానికి వస్తే కార్యదర్శి పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. ఈ విషయమై ఈ నెల 14వ తేదిన రైతులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మార్కెట్ కమిటీకి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఉత్తర్వులు జారీ చేసింది. రైతులు తీసుకున్న రుణం తాలుకు అప్పును డీడీల రూపంలో తీసి కార్యాలయానికి వెళ్లారు. డీడీలు తీసుకోవడంలో కార్యాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదని వాపోయారు. మార్కెట్ కమిటీపై నమ్మకంతో గోదాంలో ధాన్యం దాచుకుంటే తమకు ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సమంజసం అని రైతులు ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులను సైతం మార్కెట్ కమిటీ అధికారులు బేఖాతర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో మార్కెట్ కమిటీకి తాళం వేస్తామని రైతులు హెచ్చరించారు. ఆందోళన చేసిన వారిలో రైతులు హన్మంత్‌రావు, ఉదయ్, నాగనాథ్, వహీద్, మనోహర్ ఉన్నారు.

30న జరిగే ప్రధాని సభను విజయవంతం చేయాలి

● కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



లింగంపేటలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

లింగంపేట, ఏప్రిల్ 27: ఈనెల 30న జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అల్లదుర్గంలో జరిగే ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నారని సభను విజయవంతం చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయ న శనివారం లింగంపేట మండలంలోని ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల, గ్రామ, బూత్ కమిటీల నాయకులు సమన్వయంతో సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలను, ప్రజలను తరలించాలని ఆయన కోరారు. సమావేశంలో రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి, మర్రి రాంరెడ్డి, మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు, రవీందర్‌రావు, జక్సాని దత్తురాంలు, ఉదయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల రాంచందర్, నవీన్, మాజీ ఎంపీపీ బడ్డ భీమయ్య, నరహరి, కమ్మరి వెంకటేశం ఉన్నారు.



ముగిసిన బేతాళస్వామి జాతర

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 27: బాన్సువాడ పట్టణంలో గురువారం ప్రారంభమైన బేతాళస్వామి జాతర శనివారంతో ముగిసింది. ప్రతీయేటా గ్రామపెద్దలు, జాతర కమిటీ నిర్వాహకులు మూడు రోజుల పాటు జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జాతర సందర్భంగా విచ్చేసిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు కూడా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. జాతరను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతు సమ్మేళనం

దోమకొండ, ఏప్రిల్ 27: బాన్సువాడలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన రైతు సమ్మేళనం కార్యక్రమానికి దోమకొండ మండలం నుంచి కిసాన్‌మోర్చ నాయకులు తరలివెళ్లారు. నరేందర్‌రెడ్డి, బసిరెడ్డి, కొండల్‌రెడ్డి, శివరాజు, స్వామి, తదితరులున్నారు.

ఏనుగు రవీందర్‌రెడ్డిని కలిసిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

బాన్సువాడ టౌన్, ఏప్రిల్27: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు శనివారం కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ గురించి, ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు విజ్ఞప్తిచేశారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తదితరులున్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	మనజుమిల్ బాయ్స్
శాంతి	టిల్లు స్క్వేర్
ప్రియా 70	ది ఫ్యామిలీ స్టార్
ప్రియా 35	గీతాంజలి మళ్లీ వచ్చింది

బాన్సువాడ

మహేశ్వరి	గీతాంజలి
వెంకటేశ్వర	రత్నం

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	100	160	180
వెన్‌కాబ్(కిలో)	100	180	210

